


# బీడింగ్ ఫూట్ ని

ఈ టుటోరియల్ లో, మీరు ఉషా జానోమ్ బీడింగ్ ఫూట్ ని ఉపయోగించి బీడ్ స్ట్రింగ్స్ ని ఎలా అలంకరించాలో నేర్చుకుంటారు.



పూసలతో అందంగా అలంకరించిన గార్మెంట్స్, యాక్సెసరీస్ ని చూసినప్పుడు మీరూ ఆవిధంగా చేయాలనుకుంటారు, కానీ ఒకసారి ఒక పూసని గుచ్చే బాధ లేకుండా చేయటం ఎలా? ఇదిగో మీకు సమాధానం.

ఈవీడియోలో, మీరు సరిగ్గా అదే నేర్చుకోబోతున్నారు. ఉషా జానోమ్ బీడింగ్ ఫూట్ ని ఉపయోగించి పూసల దండని కుట్టటం ఎలాగో తెలుసుకుందాం.

ఉషా జానోమ్ బీడింగ్ ఫూట్ మీరు అన్ని రకాల పూసలను కుట్టేందుకు ఉపయోగపడుతుంది, చెక్క, గ్లాస్, ముత్యం, అలాగే 2.5 ఎంఎం నుండి 4.0 ఎంఎం వరకు అన్ని సైజుల వాటిని కుడుతుంది. అది ఎంత సింపుల్ గా ఉంటుందో తెలుసుకోవాలని ఆత్రుతగా ఉందా.. ఇక మొదలుపెడదాం.

ఈ పాఠం కోసం మీకు కావాలి, ఉషా జానోమ్ బీడింగ్ ఫూట్, పూసలను కుట్టటం ప్రాక్టిస్ చేయటానికి ఒక గుడ్డముక్క, బీడెడ్ లేస్, తాడు (2.5 ఎం.ఎం నుండి 4 ఎంఎం మధ్య పూసల వ్యాసార్థం ఉన్నది), పారదర్శకమైన దారం ఇంకా కత్తెర. బీడ్ లేస్ స్ట్రిప్ ని గుడ్డముక్క అంతటా పరిచి, దాని కొలతకి కట్ చేసుకోండి.

రెండు అటాచ్మెంట్స్ ఉన్న బీడింగ్ ఫూట్ ని ఉపయోగించండి మాములు ప్రెస్సర్ ఫూట్ ని తొలగించి బీడింగ్ ఫూట్ ని అమర్చండి.

ఈవిధంగా బీడింగ్ ఫూట్ గ్రూవ్ కింద బీడ్స్ లైన్ గా పెట్టండి. జిగ్ జాగ్ కుట్టుని ఎంపిక చేసుకొని, స్టిచ్ విత్ 4, స్టిచ్ లెంగ్త్ 2.5 గా సరిచేసుకోండి.









స్టార్ట్ ప్రెస్ చేసి, తక్కువ స్పీడ్ లో వెళ్లండి, బీడ్స్ స్ట్రయిట్ లైన్ వెంటే కుట్టటం మొదలుపెట్టండి. గుడ్డ మీద పూసలు గట్టిగా ఉండటానికి క్రిస్ క్రాస్ ఫ్యాషన్ లో సూది ఎలా కుట్టు వేస్తుందో మీరు చూడొచ్చు.

చివరికి రాగానే, దారాన్ని కటి చేసి, మీ బీడెడ్ సాంపిల్ మొదటి పీస్ ఫలితాన్ని చూడండి. సంతోషంగా ఉందికదా! మీరు పూసలు కుట్టాలనుకున్న ప్రాజెక్ట్స్ అన్నిటినీ, ఇప్పుడే కుట్టి చూడాలన్న ఆత్రుతగా ఉంటారు. పూసలు కుట్టిన ఈ నెక్ పీస్ ని చూడండి. అందంగా ఉందికదా!

ఏదైనా ఇంకా మంచి డిజైన్ చేయాలనుకుంటే మీరు దారానికి బదులు తాడుని కూడా ఉపయోగించవచ్చు. మీరు రకరకాల తాళ్లు, పూసల కోసం మార్కెట్లో వెతకటం మొదలుపెడితే ఈ పాదంతో మీరేం చెయ్యగలరో మీకే అర్థమవుతుంది. మీరు పూసలను కుట్టేందుకు ఈ పాదం అటాచ్ మెంట్ ని కూడా ఉపయోగించవచ్చు, అలాగే ఫ్యాబ్రిక్స్ మీద తాళ్లు లేదా మీకు నచ్చిన ఏ మెటీరియల్ మీదనైనా, పేపర్, ప్లాస్టిక్ ఆఖరికి జ్యూట్ మీద దీన్ని ఉపయోగించవచ్చు.